# ప్రజాపాలన

డిసెంబర్ 27- 2018
గురువారం
పేజీలు:8



## హైదరాబాద్ ప్లస్

హైదరాబాద్,రంగారెడ్డి,నల్లగొండ,మహబూబ్‌నగర్,ఖమ్మం,ఆదిలాబాద్,నిజామాబాద్,కరీంనగర్,మెదక్,వరంగల్, పెద్దపల్లి


## గ్లోబల్ ఆస్పత్రిలో డాక్టర్లపై దాడిని ఖండించిన ఐఎంఏ



**హైదరాబాద్ (ప్రజాపాలన):** గ్లోబల్ ఆస్పత్రిలో జరిగిన దాడిని ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) ఖండించింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు సోమజిగూడా ప్రెస్ క్లబ్‌లో బుధవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. వైద్యం పట్ల ఎలాంటి అనుమానాలున్నా వినియోగదారులు న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు, లేదా పోలీసులకైనా ఫిర్యాదు చేసే అవకాశం బాధితులకు ఉందని తెలిపారు.

గ్లోబల్ ఆస్పత్రిలో జరిగిన హింసాత్మక ఘటన సమాజానికి మంచిది కాదన్నారు. ఇలాంటి ఘటనలు వరుసగా జరగడం వల్లే అత్యవసర వైద్య చికిత్స అందించాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. పేషెంట్ ప్రాణాలు కాపాడడం కోసమే వైద్యులు ప్రయత్నం చేస్తారని, షేమిమ్ బేగంకు వెంటిలేటర్ పెట్టాలని వైద్యులు చెప్పినా కుటుంబ సభ్యులు సహకరించ లేదని చెప్పారు. ఆస్పత్రిలో విధ్వంసానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఐఎంఏ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డా.ప్రతాప్ రెడ్డి, రవీందర్ రావు, సంపత్ రావు, జీవన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో నేరాలు తగ్గాయి: సీపీ



**హైదరాబాద్:(ప్రజాపాలన):** ఈ ఏడాది చాలా ఛాలెంజ్‌లు ఎదుర్కొన్నామని, గత ఏడాదితో పోలిస్తే నగరంలో 6 శాతం నేరాలు తగ్గాయని నగర కమిషనర్ అంజనీ కుమార్ తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ ప్రాపర్టీ క్రైమ్‌లో 20శాతం, వరకట్న చావు కేసులు 38 శాతం, కిడ్నాప్ కేసులు 12 శాతం, లైంగిక వేధింపుల కేసులు 7 శాతం తగ్గాయని చెప్పారు. సంచలం సృష్టించిన కేసులను అతి తక్కువ టైంలో ఛేదించామని సీపీ వెల్లడించారు. ఎన్నికల సమయంలో రూ.29 కోట్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. 2018 ఏడాదికి గాను స్మార్ట్ సిటీ అవార్డ్, ఈ గవర్నెన్స్ అవార్డు అందుకున్నామని అన్నారు. ఈ ఏడాది మర్డర్ కేసులు 8 శాతం పెరిగాయని, అలాగే చైన్ స్నాచింగ్ కేసులు 62 శాతం తగ్గాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 41 శాతం పెరిగాయని సీపీ అంజనీకుమార్ తెలియజేశారు.

## 'టీఆర్ఎస్‌లో చేరడం లేదు'



**వరంగల్ (ప్రజాపాలన):** టీఆర్ఎస్‌లో చేరబోతున్నట్లు వస్తున్న వార్తలను కాంగ్రెస్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కొట్టిపారేశారు. శాయంపేట మండలం జోగంపల్లి చలి వాగు ప్రాజెక్ట్ నుంచి గండ్ర వెంకటరమణారెడ్డి సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హస్తం గుర్తుపై గెలిచిన తాను టీఆర్ఎస్‌లోకి వెళుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని చెప్పారు. తనకు రెండు సార్లు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే.. ప్రతిపక్ష నేత హోదా సమర్థవంతంగా నిర్వహిస్తానని స్పష్టం చేశారు.

## 'షార్ట్ సర్క్యూట్ వల్లే ఆ ప్రమాదం జరిగింది'



**నల్గొండ (ప్రజాపాలన):** అమెరికాలోని కొలిర్‌విల్ ప్రాంతంలో జరిగిన అగ్ని ప్రమాదంలో నల్గొండ వాసులైన సాత్విక్ నాయక్, సుహాస్ నాయక్, జయసుచిత్ మరణించిన సంగతి తెలిసిందే. ప్రమాద విషయాన్ని తెలుసుకున్న తల్లిదండ్రులు శ్రీనివాస్ నాయక్, సుజాత హుటాహుటిన అమెరికా బయలుదేరి వెళ్లారు. ఉన్నత చదువుల కోసం వెళ్లిన బిడ్డలు.. ఇలా విగత జీవులుగా మారడంతో తల్లిదండ్రుల గుండెలవిసేలా రోదిస్తున్నారు. వారి స్వగ్రామం గుర్రపు తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. దేవరకొండ నియోజకవర్గంలోని నేరుడుగొమ్ము మండలం గుర్రపు తండా గ్రామానికి చెందిన శ్రీనివాస్ నాయక్, సుజాతలు గ్రామంలో 'అలితేయా' క్రిస్టియన్ మిషనరీ ఆశ్రమంతో పాటు స్కూల్‌ను కూడా నడుపుతున్నారు. అంతేకాక శ్రీనివాస్ నాయక్ చర్చి పాస్టర్‌గా కూడా పని చేస్తున్నారు. ఈ క్రమంలో శ్రీనివాస్ నాయక్‌కు అమెరికాకు చెందిన మరో పాస్టర్‌తో పరిచయం ఏర్పడింది. అతని సాయంతో శ్రీనివాస్ నాయక్ తన ముగ్గురు పిల్లలైన సాత్విక్, జాయి, సుహాస్‌లను అమెరికాకు పంపి చదివిస్తున్నారు. వీరు అమెరికా వెళ్లి ఇప్పటికి 20 నెలలు అయ్యింది. ఈ క్రమంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ఈ నెల 24 రాత్రి స్థానిక చర్చి పెద్ద డేనీ విల్లాలో జరిగిన వేడుకల్లో సాత్విక్ నాయక్, సుహాస్ నాయక్, జయసుచిత్ పాల్గొన్నారు. డేనీ కుటుంబసభ్యులతో కలిసి క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న సమయంలో విల్లాలో షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగింది. పెద్ద ఎత్తున మంటలు చెలరేగి.. అగ్నికీలలు ఇంటిని చుట్టుముట్టాయి. భారీస్థాయిలో జరిగిన ఈ ప్రమాదంలో సాత్విక్, సుహాస్, జయ సుచిత్ తోపాటు డేనీ భార్య మంటల్లో సజీవ దహనమయ్యారు. డేనీ, అతని కొడుకు మాత్రం అగ్నిప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డారు. వారికి తీవ్ర గాయాలయ్యాయి. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన గిరిజన బిడ్డలు ఇలా చనిపోవడం గ్రామంలోని ప్రతి ఒక్కరిని కంట తడిపెట్టిస్తోంది.

**బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి : ఉత్తమ్**

గిరిజన విద్యార్థుల మృతి పట్ల టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థులు ఇలా మృత్యువాత పడటం అత్యంత దురదృష్టకరమన్నారు. పిల్లల తల్లిదండ్రులు శ్రీనివాస్ నాయక్, సుజాతలకు సానుభూతి తెలిపారు. బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాలుగా సాయం చేయాలంటూ ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఈవీఎంల ట్యాంపరింగ్ వల్లే టీఆర్ఎస్ గెలిచింది: సంపత్



**హైదరాబాద్(ప్రజాపాలన):** టీఆర్ఎస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత సంపత్‌కుమార్ మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి 15 రోజులైనా ఇంత్తువరకు మంత్రివర్గ విస్తరణ లేదని తెలిపారు. కనీసం ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం కూడా చేయించలేదని విమర్శించారు. ఈవీఎంల ట్యాంపరింగ్ వల్లే టీఆర్ఎస్ గెలిచిందని ఆరోపించారు. ఇది ప్రజలు ఇచ్చిన తీర్పు కాదని, ఈవీఎంల ట్యాంపరింగ్ వల్లే గెలిచారన్నారు. ఇది నిజమని ఆధారాలు చూపుతుంటే.. టీఆర్ఎస్ మాత్రం ముందుకు రావడం లేదన్నారు. కేటీఆర్‌ను లైడిటెక్టర్ పరిశీలనకు రమ్మంటే వెనుకడుగు వేస్తున్నారని తెలిపారు. మౌనం అంగీకారమే కదా? అని ప్రశ్నించారు.కేసీఆర్.. పాలనను గాలికొదిలేసి ఢిల్లీలో ఫ్రంట్ అంటూ తిరుగుతున్నారన్నారు. తెలంగాణలో ప్రజలకు ఇచ్చిన హామీలు పక్కన పెట్టి గుళ్లు గోపురాలు తిరుగుతూ కాలం వెళ్లదీస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఢిల్లీలో తిరుగుతుంటే.. కేటీఆర్ దుబాయ్‌లో విలాసాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇక టీఆర్ఎస్ కార్యకర్తలేమో ఊళ్లో మిగిలిన మందుతో ఎంజాయ్ చేస్తున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హరీశ్‌రావేమో మంత్రి పదవి రాదేమోనన్న భయంతో ఇంటికే పరిమితం అయ్యారన్నారు. ప్రభుత్వం

## సమాచార హక్కు రక్షణ చట్టం దామరచర్ల మండల వైస్ పేసిడెంట్ గా సిరసాల అంజయ్య



దామరచర్ల :నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం,, సమాచార హక్కు రక్షణ చట్టం మండల వైస్ పేసిడెంట్ గా దామరచర్ల మండలనికి చెందిన సిరసాల అంజయ్య ను నియమించారు ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్ గారు మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ  సమాచార హక్కు చట్టం అనేది చాలా మందికి తెలియక దీనిని ఎలా ఉపయోగించుకోవలో కూడా తెలియకపోవడం వల్ల ఇబ్బందులకు కురావుతున్నారు సమాచారం హక్కు చట్టం 2005 లో అమలుఅయింది ఇప్పటికి 13 సంవత్సరం అయింది కానీ ఇప్పటికీ ఈ చట్టం గురించి తెలియకపోవడం చాలా బాధాకరంగా ఉన్నది కనుక మేము ప్రతి గ్రామగ్రామానికి సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సులను నిర్వహించి ఈ చట్టాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకునేలాగా నావంతు నేను కృషిచేస్తాను నాకు ఈ బాధ్యతలను  అప్పగించిన్న రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

## నియోజికవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా:వివేకానంద



కుత్బుల్లాపూర్( ప్రజాపాలన) కుత్బుల్లాపూర్గ్రామంలో ఎమ్మెల్యే కెపివివేకానంద్నివాసంలో బుధవారంరోజున కుత్బుల్లాపూర్నియోజకవర్గానికిచెందిన సీనియర్నాయకుల అభిమానులు మహిళలు సంక్షేమసంఘులసభ్యుల కార్యకర్తలు వివేకానంద్నుకలిసిఘనంగా సన్మానించారు ఈసందర్బంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ . నాపైనమ్మకంతో ఓటువేసిన నియోజకవర్గప్రజలం దరికి ధన్యవా దాలుతెలుపుతూ . నియోజకవర్గంలోని సమస్యలను ఒకొక్కటిగా పరిష్కరించి అభివ ృధిపాదంలో నియోజికవర్గాన్ని ముందుం చుతానని రానున్నరోజుల్లో కుత్బుల్లాపూర్నియోజికవర్గాన్ని అన్నిరంగాల్లో అబివ ృదిపరిచిసమస్యలులేని నియోజికవర్గంగా తీర్చిదిదుతానని అన్నారు.

## ఆడపిల్ల అమ్మని కాపాడుకుందాం.. ర్యాలీలో పాల్గొన్న ఆత్మకూర్ గ్రామీణ వైద్యులు



ఆత్మకూర్ ఎం , ప్రజాపాలన న్యూస్ :- నల్గొండ పట్టణ కేంద్రంలో బుధవారం నాడు జరిగిన శుశ్రూత గ్రామీణ వైద్యుల సంగం ఉమ్మడి జిల్లాల వార్షికోత్సవం స్థానిక చిన్న వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ నిర్వహించారు. మహాసభ ప్రారంభించడానికి ముందు పట్టణ కేంద్రంలో ప్రకాశం బజార్ నుంచి ఫంక్షన్ హాల్ దాకా ఆడపిల్ల అమ్మని కాపాడుకుందాం అనే స్లోగన్ తో నిర్వహించిన భారీ ర్యాలీలో ఆత్మకూర్ మండలం నుంచి యాదాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ , మండల అధ్యక్ష , కార్యదర్శి అలెపు ప్రసాద్ , వంగ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులు ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు అంబటి రాజయ్య , మండల ఉపాధ్యక్షులు గడ్డం అశోక్ , కోశాధికారి గుర్రం మల్లేష్ మండల కార్యవర్గ సభ్యులు దొమ్మటా ఉపేందర్ , ఎలాంగదుల శ్రీనివాస్ , ఎలాగందుల దేవదాస్ , పిన్నంటి ఆంజిరెడ్డి , చింతల మచ్చగిరి , అటికం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి ఆత్మహత్య

### అక్రమ సంబంధమే చావుకి కారణం అంటూ బంధువుల ఆరోపణ

### నా చావుకి కారణం వీళ్లే అంటూ బంధువులకు మెసేజి చేసి చనిపోయినట్లు ఆరోపిస్తున్న బంధువులు

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ కు చెందిన కాట చంద్రుడు అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకొని చనిపోయాడు బంధువుల వివరాల ప్రకారం ఫరూఖ్ నగర్ కు చెందిన నందిగామ శంకర్ , మ ృతుడి భార్య విశాల కు అక్రమ సంబంధం ఉందని, శంకర్ వేధింపులు భరించలేకనే చనిపోతునట్లు బంధువులకు ఫోన్ ద్వారా మెసేజ్ చేసి చనిపోతునట్లు చెప్పాడని అన్నారు. గతం లో కూడా విలా అక్రమ సంబంధం గురుంచి స్థానిక పీఎస్ లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. నందిగామ శంకర్ వేధింపులు రోజు రోజు కి ఎక్కువకావడంతో మంగళవారం రాత్రి చనిపోతునట్లు బంధువులకు సమాచారం ఇచ్చి తన ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయాడని బంధువులు తెలిపారు. మెసేజి చేసిన ఫోన్ ని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చంద్రుడు చావుకి కారణమైన శంకర్ ని కఠినంగా శిక్షించాలని అన్నారు. కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సిఐ చంద్ర శేఖర్ తెలిపారు.

## ఏరియా వర్క్ షాప్ కార్మికుల ఆర్ధిక సహాయం



మందమర్రి డిసెంబర్ 26 (ప్రజాపాలన): స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి ఏరియాలో నివాసం ఉంటూ,కూలి పని చేసుకుంటూ జీవనం కొన్నసాగిస్తున్న బబ్బెర లావణ్య-రాంచందర్ దంపతులుకు మంగళవారం ఏరియా వర్క్ షాప్ కార్మికులు అర్ధిక సాయం అందజేసి తమ మానవత్వాన్ని చాటారు.గత ఏడాది కాలంగా రాంచందర్ సతీమణి లావణ్య టిబీ,థైరాయిడ్, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతూ,పూటగడవని స్థితిలో ఉన్నారు.ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సందర్భంలో  స్థానిక ఎమ్మెల్యే బాల్కసుమన్ వీరి పరిస్థితికి జాలిపడి,వెంటనే స్పందించి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించేందుకు తగు ఏర్పాట్లు చేసారు.అదే విధంగా టీబిజికెఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, ఓ. రాజశేఖర్ ఇతర నాయకులు తక్షణమే స్పందించి 5000 రూపాయిలు ఇవ్వడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకొన్ని స్పందించిన ఏరియా వర్క్ షాప్ కార్మికులు అందరూ కలిసి సేకరించిన విరాళం18051 రూపాయలు మంగళవారం ఉదయం బాధిత కుటుంబానికి వర్క్ షాప్ కార్మికుల సమక్షములో ఎస్ ఇ సతీష్ చక్రవర్తి, జేఇ శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ పిట్ కార్యదర్శి ముల్కలపల్లి వెంకటేశ్వర్లు,వాసాల  శంకర్,వై.శ్రీనివాస్,ఫోర్  మెన్స్ సిహెచ్.రామదాస్, బి.వెంకటస్వామి,డి.లక్ష్మయ్య,బి. సుదర్శన్,ఇప్ప సమ్మయ్య, రాజిరెడ్డి,సిహెచ్ పి శర్మ,రాజేష్, రాజేశ్వరరావు వర్క్ షాప్ కార్మికులు పాల్గొన్నారు.

## అమ్మాపురంలో విక్రమ్ రెడ్డి కన్ని స్వామి ఇంట్లో పడిపూజ



తొర్రూరు మహబూబాబాద్/ (ప్రజాపాలన):  తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామంలో ముద్దం విక్రమ్ రెడ్డి కన్ని స్వామి ఇంట్లో అయ్యప్ప పడి పూజ పూజ మణికంఠ గురు, స్వామి రాకేష్ గురుస్వామి మంత్రోచ్చారణలతో మని కంఠునికి అభిషేకాలు నిర్వహించిన అనంతరం ముద్దును విక్రమ్ రెడ్డి అన్నస్వామి పడి ముట్టించారు, క ృపాకర్ గురుస్వామి, హిరాధర్ గురుస్వాములు పాటలతో మాల దారన చేసిన అయ్యప్ప స్వాములు సివిల్ స్వాములు ఉత్సాహంగా గొంతు కలుపుతూ పాటలు పాడారు, ఈ కార్యక్రమంలో అమ్మాపురం అయ్యప్ప స్వాములు, అభ్యాస్ స్కూల్ నరేష్ రెడ్డి స్వామి, సతీష్ స్వామి, అనిల్ స్వామి, తదితరులు పాల్గొన్నారు, ముఖ్యంగా రాకేష్ గురుస్వామి పాడిన నైవేద్యం పాటకు మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములు సివిల్ స్వాములు మైమరచిపోయి కన్నిస్వాములు పేట తుల్లి ఆడారు, పడి పూజ పెట్టిన విక్రమ్ రెడ్డి కన్నీ స్వామి అందరికీ భిక్ష వడ్డించిన తరువాత నేను పిలవగానే పూజకు వచ్చిన గురుస్వాములకు, మరియు ప్రతి ఒక్క స్వామికి పేరు పేరున పాదాభి వందనం అని ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా సిపిఐ 93 వ వార్షికోత్సవ వేడుకలు



మొగుళ్లపల్లి / ప్రజాపాలన : సిపిఐ 93 వ వార్షికోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రం తో పాటు గ్రామాల్లో పార్టీ జెండాను ఎగురవేయడం జరిగింది అని నాయకులు పెరుమండాల రాజయ్య తెలిపారు. ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ కార్మిక కర్షక పక్షపాతి సిపిఐ పార్టీ అని నిరంతరం పేదల పక్షాన పోరాటాలు చేస్తూ పోడు భూమి హక్కుల కోసం, ఇళ్ల స్థలాలకోసం ,కార్మికుల హక్కుల కోసం ఇలా అన్ని వర్గాల సమస్యలే తమ ప్రధాన ఏజండగా ముందుకు పోవడం జరుగుతుంది అని ఆనాడు సాయుధ రైతాంగ పోరాటం నుండి నేటి పార్టీలు అవలంబిస్తున్న ప్రజా వ్యవతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాటాలు చేస్తుంది సిపిఐ పార్టీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆగయ్య, రాజయ్య తదితరులు ఉన్నారు.

## నాగుర్ల పరామర్శ



మొగుళ్లపల్లి / ప్రజాపాలన : మండల కేంద్రంలోని కొల్లూరి నర్సయ్య కుటుంబాన్ని రాష్ట్ర రైతు రుణ విమోచన కమిటీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరావు పరామర్శించారు.ఆయన తో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బలుగురి తిరుపతి రావు, చదువు అన్నారెడ్డి, కోడారి రమేష్, పున్నం చందర్ రావు, మంద సాంబయ్య తదితరులు ఉన్నారు.

## కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజయ్య




ప్రజా పాలన:రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వఎస్ బి పల్లి కొడిచర్ల గ్రామంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,అనంతరం ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ లలో నెను నిలబడిన మూడుసార్లు అధిక మెజారిటీ ఇచ్చిన అయ గ్రామల ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని, గ్రామాల అభివ ృద్ధికి క ృషి చేస్తానని అన్నరు.ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందర్ రెడ్డి టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సాయం



ప్రజాపాలన,వనపర్తి:వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలో వారం క్రితం ప్రమాదవైషాశాతు షార్ట్ సర్క్యూట్ ద్వారా సితార టైలర్ షాప్ కాలిపోయిన ఘటన చోటుచేసుకుంది. యజమానులు వెంకటేశ్వర్లు ఈశ్వరయ్య లకు సుమారుగా పది లక్షల రూపాయల విలువగల ఆస్తినష్టం వాటిల్లింది అని అంచనా. విషయం తెలుకొన్న ఉమ్మడి పాలమూర్ జిల్లా తొగట వీర క్షత్రియ సేవా సంఘం నాయకులు కొంతం ప్రశాంత్ పూడూరు పవన్ కుమార్ కోడూరు యుగంధర్ లు యజమానులకు 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నష్టాన్ని పూర్తిగా భర్తీ చేయలేము కానీ వారికి మేమున్నమన్న భరోసా ఇవ్వడానికి మాత్రమే సహాయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాల వెంకటేశ్వర్లు,రమేష్అంజన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పాలన :రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో షాద్ నగర్ యోజకవర్గ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అయిదు లక్షలతో ఎస్ డి ఎఫ్ నిధులతో మంజూరైన సి సి రోడ్డు వర్క్ కు భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టిఆర్ఎస్ పార్టీ నాకులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



బీరుపూర్. డిసెంబర్ 26 (ప్రజాపాలన): బీరుపూర్ మండలం రంగసాగర్ కండ్లపల్లిచెర్లపల్లె గ్రామాల్లో జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. పలు గ్రామాల్లో ఏమ్మెల్యే పర్యటించి మాట్లాడుతూ ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పనిచేసి బారి మెజారిటీతో గెలిపించినందుకు ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి నియోజక వర్గ అభివ ృద్ధికి క ృషి చేస్తానని అన్నారు. రైతుల శ్రేయస్సు కోసం రోల్లవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ కోసం 63 కోట్ల మంజూరుతో బీరుపూర్ మండలం ధర్మపురి మండలంలోని గ్రామాలకు సాగు నీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. రైతు బంధు ఆసరా పింఛన్లు కళ్యాణ లక్ష్మీ పథకాలతో పేద ప్రజలకు లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. చర్లపల్లిలో ఇటీవల మ ృతి చెందిన రుక్కమ్మను సంజయ్ కుమార్ పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోముప్పాల రామచందర్ రావు నారపాక రమేష్ గంగాధరి సంతోష్ మైదం గంగరాజం రాజమౌళి నారపాక అశోక్ దోసారపు శ్రీనివాస్ ముక్క శంకర్ రాకేష్ వినోద్ రాములు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాయితి శంకర్



జగిత్యాల. డిసెంబర్ 26 (ప్రజాపాలన): జగిత్యాల జిల్లా బహుజన సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాయితి శంకర్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు చిర్రా శంకర్ ఉత్తర్వులు జారీచేశారు. జగిత్యాల నియోజక వర్గ ఇంచార్జిగా పార్టీ అభివ ృద్ధికి క ృషి చేస్తానని అన్నారు.

## హరిహర క్షేత్రంలో ఘనంగా మండల పూజ ఉత్సవాలు



తొర్రూరు మహబూబాబాద్/ (ప్రజాపాలన): తొర్రూరు డివిజన్ కేంద్రం నుండి జిల్లా కేంద్రం మహబూబాబాద్ కు వెళ్లే మార్గంలో ఉన్న హరిహర క్షేత్రం (అయ్యప్ప ఆలయం) లో బుధవారం ఘనంగా మండల పూజ కార్యక్రమాలు పురోహితులు మణికంట రాజ్ గురు స్వామి , మధు శర్మ శంభో నంబూద్రి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మండల పూజ, అయ్యప్ప స్వామివారికి పంచామ ృత అభిషేకాలు విబూది గంధం పన్నీరు వివిధ రకాల అభిషేక కార్యక్రమాలు అష్టోత్తర శతనామావళి కార్యక్రమాలను పడిపూజ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ బాధ్యులు దారం ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వజన పల్లి శ్రీనివాస్ సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్వాములు ఆలయ కమిటీ నిర్వాహకులు దారం ప్రసాద్ స్వామి, ట్రస్టు సభ్యులు, వనమాల సురేష్, కొడతం పరమేష్, ఇమ్మడి రాంబాబు, బిజ్జాల సంపత్, హరి ప్రసాద్ స్వామి, బట్టి కమల్ సింగ్ స్వామి, గుమ్మడవెల్లి శీను, బోగోజు సురేష్ స్వామి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు శుభవార్త!

హైదరాబాద్, డిసెంబరు రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న 119 మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యా సంస్థల్లో 1800 టీచింగ్ పోస్టులకు జనవరిలో నోటిఫికేషన్ రానుంది. ఈ స్కూళ్లు 2019-20 విద్యా సంవత్సరంలో ప్రారంభమయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గురుకుల విద్యా సంస్థల నిర్వహణలో భాగంగా టీచింగ్, నాన్ టీచింగ్ కలుపుకొని ఒక్కో గురుకులానికి 34 పోస్టుల చొప్పున 4,046 పోస్టులు అవసరమని.. పాతవి 119 గురుకులాల్లో ఒక్కో స్కూల్‌కు ఐసీటీ పోస్టు మంజూరు చేయడంతో 119 పోస్టులు కలుపుకొని మొత్తం 4165 పోస్టుల భర్తీకి అనుమతి ఇవ్వాలని ప్రభుత్వానికి బీసీ సంక్షేమశాఖ ఫైలును పంపించింది.

2019-20 విద్యా సంవత్సరంలో 119 కొత్త బీసీ గురుకులాల్లో 5, 6 తరగతులను మాత్రమే ప్రారంభిస్తారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా 1800 టీచింగ్ పోస్టులు భర్తీ చేయనున్నారు. ఎక్కువగా టీజీటీ పోస్టులు ఉండే అవకాశం ఉంది. మరో 300 వరకు నాన్ టీచింగ్ విభాగంలో ఔట్ సోర్సింగ్ పోస్టులు భర్తీ చేయనున్నారు. ఈ పోస్టుల భర్తీకి వారంలోగా ఆర్థికశాఖ నుంచి అనుమతి లభించే అవకాశం ఉన్నట్లు బీసీ సంక్షేమ శాఖ వర్గాలు తెలిపాయి. కాగా 4165 పోస్టుల్లో 1800 ఖాళీలు పోనూ మిగతావి 2020-21 నుంచి భర్తీచేయనున్నారు.

## మహిళా రిజర్వేషన్‌కు లాటరీ విధానం!



రంగారెడ్డి జిల్లా: గ్రామ పంచాయతీల రిజర్వేషన్ల కేటాయింపుపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. జిల్లా మొత్తంగా ఏ కేటగిరీకి ఎన్ని పంచాయతీలనేది స్పష్టం కావడంతో.. ఇక ఏ పంచాయతీ ఏ కేటగిరీకి కేటాయిస్తారోనని అందరూ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. పంచాయతీలు, వార్డులకు రిజర్వేషన్ వర్తింపుపై కసరత్తు చేస్తున్న యంత్రాంగం బుధవారం స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే కలెక్టర్ నుంచి ఆర్డీఓలకు ప్రతిపాదనలు వెళ్లినట్లు తెలిసింది. అయితే రిజర్వేషన్లు ఎలా అమలు చేయాలన్న అంశంపై పూర్తిస్థాయిలో స్పష్టత లేదు. ప్రధానంగా ఏ ప్రాతిపదికన పంచాయతీలు, వార్డులు మహిళలకు కేటాయించాలన్న విషయమై అధికారులు ద ృష్టిపెట్టారు. తాజాగా దీనిపై మార్గదర్శకాలు వెలువడ్డాయి. ప్రభు త్వం నోటిఫికేషన్ విడుదల చేయగానే రిజర్వేషన్ల వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు.

లాటరీ విధానమే... స్థానిక సంస్థల్లో 50 శాతం సీట్లను మహిళలకు కేటాయించాలని కోర్టు తీర్పు మహిళా రిజర్వేషన్‌కు లాటరీ విధానం! చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లాలోని 560 గ్రామ పంచాయతీల్లో 280 జీపీలు మహిళా కోటాలోకి వెళ్లాయి. అయితే ఏయే పంచాయతీలు, వార్డులు మహిళలకు కేటాయించాలన్న అంశంపై అధికారుల వద్ద నిర్దిష్ట గైడ్‌లైన్స్ లేవు. ఇదే విషయాన్ని సర్కారు ద ృష్టికి తీసుకెళ్లడంతో మంగళవారం కాస్త పురోగతి లభించింది. మహిళలకు లాటరీ విధానంలో జీపీలు, వార్డులను కేటాయించాలని స్పష్టతనిచ్చింది. కలెక్టర్ నేత ృత్వంలో ఆర్డీఓలు లాటరీ విధానంలో ఆయా జీపీలను మహిళలకు రిజర్వ్ చేయనున్నారు.

తుది దశలో.. పంచాయతీలకు రిజర్వేషన్ల వర్తింపుపై యంత్రాంగం వేగంగా చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే అన్ని మండలాలకు సంబంధించి కేటగిరీల వారీగా రిజర్వేషన్ల సంఖ్యను కలెక్టర్ ఖరారు చేయగా.. పంచాయతీల వారీగా వార్డుల రిజర్వేషన్ల సంఖ్యను ఆర్డీఓలు ఫైనల్ చేసినట్లు తెలిసింది. జీపీలకు ఆయా కేటగిరీల కింద రిజర్వ్ చేసే అంశం ఆర్డీఓల పరిధిలో ఉంది. ఇదే తరహాలో వార్డులను సంబంధిత ఎంపీడీఓలు కేటగిరీల వారీగా రిజర్వ్ చేయనున్నారు. ఆయా వార్డుల్లో ఓటర్ల సంఖ్యను ప్రామాణికంగా తీసుకుని ఈ ప్రక్రియను పూర్తి చేస్తారు.

బేసి సంఖ్య ఉంటే ఎలా.. ఆయా జీపీల్లో వార్డులు బేసి సంఖ్యలో ఉన్నాయి. ఇటువంటి సందర్భంలో మహిళా కోటా కింద 50 శాతం వార్డులుపోగా అన్‌రిజర్వ్ కింద ఒక వార్డు అదనంగా మిగులుతోంది. ఈ స్థానాన్ని మహిళలకు రిజర్వ్ చేయాలా.. లేక జనరల్‌కు కేటాయించాలా? అనే అంశంపై అధికారుల వద్ద స్పష్టత లేదు. ఉదాహరణకు ఒక పంచాయతీలో 23 వార్డులు ఉంటే.. మహిళలకు 50 శాతం కోటా కింద 11.5 వార్డులను కేటాయించడం అసాధ్యం. అంటే మహిళలకు 11 లేదా 12 కేటాయించాల్సి ఉంటుంది. ఇలా బేసి అంకెగా మిగులుతున్న వార్డుని ఎవరికి కేటాయించాలని ప్రభుత్వాన్ని యంత్రాంగం కోరినట్లు తెలిసింది. దీనిపై బుధవారం స్పష్టత వచ్చే అవకాశముందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ఆ తర్వాత వార్డుల రిజర్వ్ ప్రక్రియ కూడా పూర్తి కానుంది.

# చిన్ని

## ఈ చెట్టు రూటే సెపరేటు!

కింది విచిత్రం చూడండి! సాధారణంగా అన్ని చెట్ల కొమ్మలకు ఫలాలు కాస్తాయి. కానీ ఇక్కడ కనిపిస్తున్న చెట్టుకు మాత్రం కాండానికి పండ్లు కాసాయి. భలేగా ఉంది కదూ! మరి ఆ చెట్టు పేరేంటో, ఎక్కడ పెరుగుతుందో తెలుసుకోవాలని ఉందా? అయితే చదవండి!

చెట్ల కొమ్మలకు పండ్లు కాయడం ఎక్కడైనా చూస్తాం. కానీ చెట్టు కాండానికి పండ్లు కాయడం బ్రెజిల్‌లో మాత్రమే కనిపిస్తుంది. బ్రెజిల్‌లోని జబుటికబా అని పిలిచే ఒకరకమైన గ్రేప్ చెట్టు ఈ విధంగా కాండానికి పండ్లను కాస్తుంది.

బ్రెజిల్ దక్షిణ ప్రాంతంలోని మినాస్ గెరియాస్, సేవో పాలో అనే రాష్ట్రాల్లో ఈ రకమైన చెట్లు పెరుగుతాయి.

ఈ చెట్టు కాండం మరీ లావుగా ఉండదు. 3 నుంచి 4 సెంటీమీటర్ల వ్యాసార్థంలో ఉంటుంది. పండ్లు ఊదా రంగులో ఉంటాయి. తియ్యని రుచిని కలిగి ఉంటాయి. మన దగ్గర లభించే నేరేడుపండ్లను పోలి ఉంటాయి.

బ్రెజిల్‌లో ఈ పండ్లను చాలా ఇష్టంగా తింటారు. ఈ పండ్లు మూడు, నాలుగు రోజుల కన్నా ఎక్కువ కాలం నిలువ ఉండవు. అందుకే తాజా పండ్లనే మాత్రమే తింటారు. ఈ పండ్లను జాముల తయారీలో, వైన్, లిక్కర్ తయారీలో వాడతారు.

ఈ ఫ్రూట్స్‌లో ఔషధ విలువలు కూడా పుష్కలం. ఆస్తమా, డయేరియా, టాన్సిల్స్ వల్ల వచ్చే గొంతునొప్పి సమస్యలు తగ్గించడంలో బాగా ఉపయోగపడుతుంది. అంతేకాకుండా యాంటాక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ కేన్సర్ గుణాలు వీటిల్లో ఉన్నాయి.









## ఎవరి తోక గొప్ప?

ఒకసారి అడవిలో పక్షులు, జంతువులూ కలిసి వినోద కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నాయి. అందులో భాగంగా రకరకాల పోటీలు పెట్టుకుని గెలుపొందిన వారికి బహుమతులు కూడా ఇవ్వాలని నిర్ణయించుకున్నాయి. కొన్ని పోటీలు జరుగుతుండగా ఒక్కసారిగా ఆకాశం మబ్బు పట్టి వాన కురవడం మొదలైంది. ఇంతలో ఒక నెమలి పురివిప్పి నాట్యం చేస్తూ 'ఇదిగో నా తోక చూశారా... ఎంత అందంగా ఉన్నదో, నెమలి కన్నులు ఎంత మనోహరంగా ఉన్నాయో చూడండి... నిజానికి నా తోకకివ్వాలి పెద్ద బహుమతి' అంటూ గట్టిగా అరిచింది.

'చాల్లే ఆగు ఆగు వాన పడితేనే గానీ తెరచుకోని తోక నీది, అసలు తోకంటే నాది... దీనికి చరిత్ర ఉంది శ్రీరాముడు వారధి కట్టినప్పుడు ఈ తోక తోటే సాయం చేశాను మెచ్చుకుని నా మేని మీద మూడు చారలు కూడా గీశాడు రాముడు.. నా తోకకివ్వాలి బహుమతి అంది ఉడుత.'

'ఎలాగూ చర్చ తోకల మీదికి మళ్లింది కనుక తోక పోటీ పెట్టుకుందాం... ఈ పోటీలో పాల్గొనేవారు తమ తోక గొప్ప గురించి చెప్పి అందరినీ మెప్పించగలగాలి, ఈ పోటీకి న్యాయ నిర్ణేత ఏనుగు అంటూ ప్రకటించింది మేక. అన్నీ సరే అంటూ ఒప్పుకున్నాయి.

ఒక నాగుపాము వచ్చి 'నా తోక చూశారా ఎంత బాగుందో... దీనిని ఎవరు తొక్కినా వెంటనే నాకు కోపం వస్తుంది. నా తోక తొక్కిన వాడికి కాటు తప్పదు.. ఇదే గొప్ప' అంది.

ఇంతలో గుర్రం అందుకుని 'నా తోక కుచ్చులు చూశారా ఆడవాళ్లు జడలు కూడా నా తోక చూసి మార్చుకున్నారు. ఇదే గొప్పది' అంది. ఒక మూల నుంచి వచ్చిన ఉడుము 'నా తోకకి సమానమైంది లేనే లేదు... ఇది పట్టుకుని సైనికులు కోట గోడలు కూడా ఎక్కారు... ఇంత ద ృఢమైన తోకకి బహుమతినివ్వాల్సిందే' అంది.

చెట్టు కొమ్మల మీద నుంచి చెంగుమని దూకి ఒక కోతి 'అసలు ఈ తోక చూడండి... దీనికి నిప్పు పెట్టినందుకు లంకని మొత్తం కాల్చేశాడు మా ఆంజనేయుడు... రామాయణాన్ని స ృష్టించిన ఇంత మంచి తోక ఇంకెక్కడ దొరుకుతుంది మీకు?' అంటూ రెట్టించింది వానరం.

ఈ పోటీని అంతవరకూ గమనిస్తున్న ఓ బల్లి కిసుక్కున నవ్వింది. ఏనుగుకు ఒక్కసారి పట్టరాని కోపం వచ్చింది. 'ఏయ్ బల్లీ మా తోకంతలేవు ఈ పోటీ చూసి నీకు నవ్వు వస్తోందా... వెళ్లు అంటూ గద్దించింది' దానికి జవాబుగా బల్లి 'క్షమించండి ఏనుగు గారూ... నేను ఎగతాళిగా నవ్వలేదు... ప్రాణాపాయం సంభవించినప్పుడు పాత తోకని వదిలి మళ్లీ కొత్త తోక పొందడం మా బల్లులకున్న వరం... ప్రాణాలు కాపాడగలిగే మా తోక ముందు ఈ తోకలన్నీ ఏపాటివి... అనిపించి నవ్వు వచ్చింది... నన్ను మన్నించండి' అంది.

ఒక్కసారిగా అన్నీ కలిసి బల్లి వైపు ఆశ్చర్యంగా చూసాయ్. చప్పట్ల వర్షం కురిసింది. ఏనుగు బల్లిని విజేతగా ప్రకటించింది.

### దారి కనుక్కోండి



### రంగులు వేయండి



## నింగి సింగారం... రంగుల సోయగం!



మిన్ను... రంగులద్దుకుంటుంది... చీకటి... వెలుగులు సంతరించుకుంటుంది... అందరినీ ఆశ్చర్యపరుస్తుంది... అసలు ఎక్కడ? ఏంటా వింత?

ఆకాశంలో ఎప్పుడో ఓ సారి ఇంద్ర ధనుస్సు వస్తేనే మనం ఆనందంగా చూసేస్తాం. అప్పుడప్పుడూ పెళ్లిళ్లకో, వేడుకలకో లైటింగ్ పెడితేనే అక్కడంతా తిరిగి సంతోషపడిపోతాం. అవును. నిజంగానే వర్ణాలు మనల్ని అబ్బురపరుస్తాయి. మరేమో కొన్ని చోట్ల కొన్ని రాత్రిళ్లు భలేగా ఉంటాయ్! మధ్యరాత్రికొచ్చే సరికి ఆకాశం రంగులతో నిండిపోతుంది. ఆ మధ్యలో మినుకు మినుకుమంటూ నక్షత్రాలు మెరిసిపోతుంటాయి. ఆ వెలుగు జిలుగుల్లో చీకటి చిన్నబోతుంది. చూసిన కళ్లకు 'ఆకాశం వేడుకలేమైనా చేసుకుంటోందేమో' అనిపించేస్తుంది. ఈ వింత కొన్ని చోట్ల, కొన్ని సార్లు మాత్రమే కనిపిస్తుంది. ఒక ప్రత్యేకమైన వాతావరణ తీరు ఇది.

– ఇదెలా ఏర్పడుతుందంటే... గుండ్రంగా ఉన్న మన భూమికి పైనా, కిందా... ఉత్తర, దక్షిణ ధ్రువాలు ఉంటాయి కదా. వాటి చుట్టూ అయస్కాంత క్షేత్రం ఉంటుంది. అక్కడ కొన్ని రోజులకోసారి ఓ రంగుల వ ృత్తం ఏర్పడుతుంది.

దీన్నే అరోరా, అరోరా ఓవల్, నార్త్రన్ లైట్స్, సౌత్రన్ లైట్స్, పోలార్ లైట్స్, అరోరా బోరైలీస్...లాంటి పేర్లతో పిలిచేస్తారు.

– ఈ అరోరా ఏర్పడినప్పుడు ధ్రువాల వైపున్న దేశాల్లో రాత్రిళ్లు ఆకాశం వెలుగులీనుతుంది. పచ్చ, నీలం, ఎరుపు, పసుపు, గులాబీ... ఇలా ఎన్నెన్నో వన్నెల్లో కనువిందు చేస్తుంది. దీంతో అక్కడకు బోలెడు మంది పర్యాటకులు రాత్రిళ్లు బస చేసేందుకు పయనమవుతారు.

– ఉత్తరాన ఆర్కిటిక్ వలయానికి దగ్గరగా ఉండే ప్రాంతాలు, దక్షిణాన అంటార్కిటికాకు దగ్గరగా ఉండే దేశాల ప్రాంతాల్లో ఈ చమక్కులు కనిపించేస్తాయి. కెనడా, అమెరికా, స్వీడన్, గ్రీన్‌లాండ్, రష్యా.. తదితర దేశాల్లో వీటిని చూడొచ్చు.

– ఇంతకీ ఈ అరోరా ఎందుకు ఏర్పడుతుంది అనేది మనం తెలుసుకోవాల్సిందే. సూర్యుడి దగ్గర వాతావరణంలో ఛార్జ్ అయిన కణాలు భూవాతావరణం వైపు ప్రయాణిస్తాయి. మన ఉత్తర, దక్షిణ ధ్రువాల దగ్గర అయస్కాంత క్షేత్రాలుంటాయని చెప్పుకొన్నాం కదా. అక్కడ వాయు కణాలతో, సూర్యుని వైపు నుంచి వచ్చిన కణాలు ఒకదానికొకటి కలిసి చర్య జరుపుతాయి. దాని వల్లే ఈ రంగుల రింగులు ధ్రువాల దగ్గర చుట్టూ ఏర్పడతాయి.

– ఎక్కువగా సెప్టెంబరు, ఏప్రిల్ నెలల్లో ఈ తీరును చూడొచ్చు. అరుదుగా మిగిలిన నెలల్లోనూ కనువిందు చేస్తుంది.

– అంతరిక్షం నుంచి చూసినా భూమిపై ఈ రంగులు స్పష్టంగా కనిపించేస్తాయి.

– భూ వాతావరణంలో ఉన్న ఆక్సిజన్, నైట్రోజన్, వేరు వేరు వాయు కణాలు చర్యలు జరపడం వల్లే ఆకాశంలో ఇలా వేరువేరు వర్ణాలు ఏర్పడతాయట.



# సబ్బుల్లోనూ వినూత్నం

## నూరూరించే సబ్బులు



ఏదో బ్రాండ్ సబ్బు తెచ్చామా తోమామా వచ్చామా... ఇంతకు మించి సబ్బు గురించి ప్రత్యేకంగా చెప్పుకోవడానికి ఏముంటుందీ... మహా అయితే, అది తోముకుంటే జిడ్డు బాగా పోతుంది. ఇదైతే చర్మం నిగారింపును సంతరించుకుంటుంది... అనుకుంటాం. కానీ రోజులు మారాయి. తినే తిండి దగ్గర్నుంచి తోముకునే సబ్బు వరకూ ప్రతిదాన్లోనూ అందం, వినూత్నం గురించే జపం చేస్తున్నారు జనం. ఎంతగా అంటే... ఇంటికొచ్చిన అతిథులు ఇంటి అలంకరణనే కాదు, స్నానాల గదిలో పెట్టిన సబ్బుని చూసి కూడా ఆశ్చర్యపోవాలనేంతగా. అందుకే, ఇప్పుడు సబ్బుపెట్టెల్లో నారింజ తొనలూ నిమ్మ చెక్కలూ కప్‌కేకులూ క్యాండీలూ బ్రెడ్లూ బిస్కెట్లూ పేలాలూ పండ్లూ డోనట్లూ మొక్కజొన్న కండెలూ... ప్రత్యక్షమవుతున్నాయి. వాటితో స్నానమెలా చేస్తాం అనకండి. ఏది అసలో ఏది నకిలీనో కనిపెట్టలేనంత సహజంగా రకరకాల ఆహారపదార్థాల రూపాల్లో ఉన్న సబ్బులెన్నో ఇప్పుడు మార్కెట్లోకి వస్తున్నాయి. అవే ఇవి. ఆన్‌లైన్ షాపుల్లో అయితే, వీటిలో వచ్చే వెరైటీలు ఎన్నో. ఇవి బహుమతులుగా ఇచ్చేందుకూ బాగుంటాయి. ఫంక్షన్లకు వెళ్లినపుడు పూల బొకేను తీసుకెళ్తే వాడిపోయాక పనికిరాకుండా పోతాయని, డ్రైఫ్రూట్స్‌నూ పండ్లనూ అందంగా అలంకరించి బుట్టల్లో పెట్టి ఇవ్వడం ఈమధ్య ట్రెండ్‌గా మారింది. అందుకే, కొత్తగానూ, చూడచక్కగానూ, ఉపయోగపడేలానూ ఉన్న ఈ సబ్బులు ఇప్పుడు అందరూ మెచ్చే కానుకలైపోతున్నాయి. ఇక, ఇలాంటి సబ్బుల్ని చూస్తే స్నానం చెయ్యడానికి మారాం చేసే పిల్లలు కూడా ఆడుతూ పాడుతూ చేసేస్తారనడంలో ఆశ్చర్యమేముందీ.

### మనమూ చేసుకోవచ్చు

వేరువేరు రూపాల్లో సబ్బుల తయారీని చూపిస్తూ యూట్యూబ్‌లో వేల వీడియోలు వస్తున్నాయి. మార్కెట్లోనూ సబ్బుల తయారీకి అవసరమైన పదార్థాలన్నీ సులభంగానే దొరుకుతుండడంతో కాస్త సృజనా ఆసక్తీ ఉన్నవాళ్ళు ఈ సబ్బుల్ని సొంతంగా తయారుచేసి మరీ కానుకలుగా ఇస్తున్నారు. నిజానికి చూడచక్కని రూపాల్లో సబ్బుల్ని తయారుచేసి అలంకరించడం, బహుమానాలుగా ఇవ్వడం టర్కీలాంటి దేశాల్లో పూర్వం నుంచే ఉందట. క్రీ.శ 1600లలో అక్కడి ఎడిర్నె ప్రాంతంలోని రాణీవాసపు స్త్రీలు పండ్లలా తయారుచేసిన సబ్బుల్ని వాడేవారట. ఇప్పటికీ ఆ పట్టణంలో పండ్లూ కూరగాయల రూపాల్లో ఉన్న సబ్బుల్ని దుకాణాల్లో గుట్టల్లా పోసి అమ్ముతారు. ఈ కారణంతోనే అదో పర్యటక ప్రదేశమైపోయింది. అక్కడికెళ్లిన కొత్తవారు చాలామంది వీటిని చూసి మామూలు పండ్ల దుకాణాలే అనుకుంటారట. అంత సహజంగా ఉంటాయి అవి.

ఇంతలా... నోరూరించే అంత సహజంగా ఉన్న సబ్బుల్ని చూస్తే మనసు పారేసుకోకుండా, వీటిని తయారు చేసినవారిని మెచ్చుకోకుండా ఉండగలమా..?









# జీవితాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## మనిషి యంత్రంగా మారకూడదు సుగుణాలను అలవరకుకోవాలి - యండి.ఉస్మాన్ ఖాన్

## దైవనామ స్మరణలోనే శాంతి - ముర్తుజా





జీవితం చాలా అమూల్యమైనదని,దాన్నిసద్వినియోగం చేసుకుంటేనే మానవజన్మకు సార్ధకత దక్కుతుందని జమాతె ఇస్లామీ హింద్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు.బుధవారం భద్రాద్రి జిల్లా,ములకలపల్లి మండల పరిధిలోని జగన్నాథపురంలో జామియా మస్జిద్ ముహమ్మదియ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు యండి.ఉస్మాన్ ఖాన్ అధ్యక్షతనజరిగినసమావేశంలో ఆయన మాట్లాడారు.మానవజీవితం చాలా చిన్నదని,చావు పుట్టుకల మధ్యనున్నఈకొద్దిపాటి జీవితం ఒక పరీక్షా సమయమన్నారు.మనిషి పుట్టినప్పుడుఖాళీ చేతులతోనే ఈభూమ్మీదికి వస్తాడని,వెళ్ళేటప్పుడుకూడా ఖాళీ చేతులతోనే అందరినీ,అన్నిటినీ వదిలేసివెళ్ళిపోతాడని,ఈ సత్యాన్ని గుర్తుంచుకుంటే జీవితం విజయ పథంలో సాగుతుందన్నారు.దైవానికి భయపడుతూ,సత్కార్యాలు ఆచరిస్తూ,పరస్పరం సోదరభావంతో జీవించాలని పిలుపునిచ్చారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన యండి.ఉస్మాన్ ఖాన్ మాట్లాడుతూ..నేటి ఆధునిక జీవనవిధానం మనిషిని ఒక యంత్రంగా మార్చిందని,ఎవరూ ఎవరి గురించి ఆలోచించే పరిస్థితి లేదన్నారు.నిద్రలేచిందిమొదలు ఉరుకులు పరుగులతోనే రోజు ప్రారంభమవుతోందని,జీవితంలో శాంతి,సంతోషం,శుభం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.సంపాదనలో శుభం,జీవితంలో శాంతి,ఉపాధిలో వ ృద్ధి ప్రాప్తంకావాలంటే ప్రేమ,దయ,జాలి,కరుణ లాంటి సుగుణాలను అలవరచుకోవాలని సూచించారు.

దైవభక్తి,దైవభీతి కలిగి ఉండాలనిఉద్బోధించారు.సమావేశంలో జమాతె ఇస్లామీ హింద్ పాల్వంచ పట్టణ అధ్యక్షులు ముర్తుజా అలీ ఖాన్ సలీం మాట్లాడుతూ..దైవారాధనద్వారా,పేదసాదలు,అనాథలను ఆదరించడంద్వారా దైవక ృపకు పాత్రులు కావచ్చన్నారు.దైవనామ స్మరణలోనే హ ృదయాలకు శాంతి,సంత ృప్తి ప్రాప్తమవుతుందని పేర్కొన్నారు.దైవం అమిత దయాళువు అని మానవుడు ఏక్షణం ఆయన వైపుకు మరలినా దాసుని పాపాలన్నిటినీ క్షమించి అక్కున చేర్చుకుంటాడని,స్వర్గంలో చోటును ప్రసాదిస్తాడని దైవకారుణ్యాన్ని వివరించారు.కార్యక్రమంలో జామియా మస్జిద్ కమిటీ బాధ్యులు,అబ్దుల్ జబ్బార్ ,వసీం,బాజీ,వాజిద్ ,నరేష్ ,అమీర్ ,జమాల్ ,బషీర్ ,జానీ,మౌలానా ,రహీం,యాఖూబ్ పాషా,జాఫర్ ,మౌలాలి,నసీమా,రహిమున్నీసా,ఫర్హాన,ఆబెదా,లాల్ బీ,నాసర్ బీ,ఫౌజియా తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో మానుకోట పోలీసుల ముందంజ

- ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు ఏర్పర్చటంలో విజయం
- నేరాల శాతం గణనీయంగా తగ్గింది
- మానుకోట పోలీస్ వార్షిక నివేదిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్పీ కోటి రెడ్డి





మహబూబాబాద్ బ్యూరో, డిసెంబర్ 26 (ప్రజా పాలన):బుధవారం రోజు మహబూబాబాద్ జిల్లా టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి వార్షిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సందర్భంగా ఎస్పీ కోటి రెడ్డి మాట్లాడుతూ గడచిన సంవత్సర కాలంలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ తమ కష్టసుఖాలను పక్కన పెట్టి సమర్ధవంతంగా నిర్వహించిన విధులు ఆదర్శనీయమని, 2018 సంవత్సరంలో పోలీస్ శాఖ చెప్పుకోదగ్గ ప్రగతి సాధించడమే కాకుండా, ప్రజలతో స్నేహపూర్వక సంబంధం ఏర్పరుచుటలో విజయం సాధించారని, అంతే కాకుండా నేర శాతం గణనీయంగా తగ్గిందని ఆయన అన్నారు. 2018 సంవత్సరంలో మానుకోట పోలీసులు తీవ్రవాదం, నేరాలు, అమలు చేసిన పనులు, స్మార్ట్ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్, బందోబస్తు, విసిబుల్ పోలీసింగ్, ఎన్నికలు తదితర అన్ని అంశాలపైన సమర్ధవంతంగా విధులు నిర్వహించారని జిల్లా ఎస్పీ వివరించారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం క్రైమ్ రేట్ తగ్గిందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ వార్షిక నివేదిక బుక్లెట్ రూపంలో ప్రచురించి మీడియా ప్రతినిధులకు మరియు పోలీస్ అధికారులకు అందచేయటం జరిగింది. ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ తో పాటు మహబూబాబాద్ మరియు తొర్రూర్ సబ్ డివిజన్ డి.ఎస్.పి లు నరేష్ కుమార్, మదన్ లాల్, ఎస్.బి. సిఐ తిరుపతి, డిసిఆర్బి సిఐ రమేష్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రాజయ్య, పిసిఆర్ సిఐ జబ్బార్ ఆర్ఐ నరసయ్య ఆర్ఐ పూర్ణచందర్ సిసిఎస్ సీఐ వెంకటేశ్వర్లు టౌన్ సిఐ రవికుమార్ ఎలక్ట్రాన్ మరియు ప్రింట్ మీడియా మిత్రులు, ఎస్పీ పిఆర్వో కుషల్ కుమార్ పాల్గొన్నారు.

# 29 నుంచి ప్రెస్ క్లబ్ సభ్యత్వాల స్వీకరణ

పరకాల, ప్రజాపాలన: ఈ నెల 29 నుంచి వచ్చే నెల జనవరి 4 వరకు ప్రెస్ క్లబ్ సభ్యత్వాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలని పరకాల ప్రెస్ క్లబ్ అడహక్ కమిటీ నిర్ణయించింది . బుధవారం ప్రెస్ క్లబ్ లో సమావేశమైన అడహక్ కమిటీ పరకాల కేంద్రంగా వివిధ దినపత్రికల్లో, టీవీ ఛానల్ లో ,కేబుల్ టీవీ లో పనిచేస్తున్న జర్నలిస్టులు సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలని ,కొత్తవారు 500 రూపాయల సభ్యత్వ రుసుము ,పాత వారికి రెన్యువల్ రుసుము క్రింద 300 రూపాయలతో పాటు ,సంస్థ గుర్తింపు కార్డు ,అక్రిడేషన్ కార్డు జతచేసి దరఖాస్తు ఫారం అందజేయాలని కోరారు. జనవరి 5న దరఖాస్తుల పరిశీలన ,6నజాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు .ఈ సమావేశంలో అడహక్ కమిటీ సభ్యులు దాసరి రమేష్, చొల్లేటి సురేందర్, రావుల రాజు ,అంకేశ్వరపు ఐలయ్య, కత్తి రాజు, మార్క శ్రీనివాసు,పసుల నాగరాజు ,కానుగంటి కర్ణాకర్ ,పంచగిరి సుమంతు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎంఎల్ఏ డిఎస్ రెడ్యానాయక్



నర్సింహులపేట డిసెంబర్ 26 మహబూబాబాద్/ (ప్రజాపాలన): నర్సింహులపేట మండలం లోని కొమ్ములవంచ గ్రామం లోని గుర్రం యాకన్న ఇటీవల కాలంలో తాటి చెట్టు పై తేలు కుట్టడం తో(30) మ ృతి చెందడం జరిగింది తన చిత్రపటానికి నివాళిఅర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మ ృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పారు అలాగే ఇటీవల కాలంలో కాలంలో ద్విచక్రవాహనంపై నుండి కింద పడిన మైదం కరుణాకర్ ని కలిసి తమ యోగక్షేమా లు అడిగి తెలుసుకోవడం జరిగింది టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని ఎలాంటి ప్రాబ్లం ఉన్న నా ద ృష్టికి తీసుకురావాలని కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది కలక్కుండా చూసుకుంటానని చెప్పడం జరిగింది మన డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ నర్సింహులపేట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కేకు యాదగిరిరెడ్డి గారు పిఎసిఎస్ చైర్మన్ మైదం దేవేందర్ మాజీ సర్పంచులు సరదా వెంకటేశ్వర్లు రైతు సమన్వయ కమిటీ జిల్లా మెంబర్ తోట సురేష్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు ఉపసర్పంచ్ మాజీ ఎంపిటిసి ఉప్పల రవీందర్ దాసరి వీరన్న ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు ఎల్లయ్య దాసరి వెంకన్న దొరకని లక్ష్మయ్య లక్ష్మయ్య శ్రీను బిచ్చు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ జిల్లా ఏర్పడే వరకు ఉద్యమం

దేవరకొండ, న్యూస్‌టుడే: మారుమూల వెనకబడిన గిరిజన ప్రాంతం దేవరకొండను జిల్లాగా మార్చే వరకు ఉద్యమం కొనసాగుతుందని దేవరకొండ జిల్లా సాధన సమితి కన్వీనర్ కేతావత్ లాలునాయక్ అన్నారు. ఐక్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు మూడోరోజుకు చేరాయి. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, భాజపా రాష్ట్ర కార్యదర్శి వనం పుష్పలత, భాజపా పార్లమెంట్ కన్వీనర్ నక్క వెంకటేష్ దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఏర్పాటుకు అన్ని అవకాశాలు ఉన్నాయని, పాలకులు వీటిపై ద ృష్టి సారించాలన్నారు. దీక్షలో కూర్చున్న వారిలో విద్యార్థి సంఘం నాయకులు కొర్ర రాంసింగ్, ఎర్ర క ృష్ణ, వల్లమాల ఆంజనేయులు, కొర్ర నాగరాజు, రామావత్ మల్లేష్, లక్ష్మణ్‌నాయక్, నూనె సురేష్, చింతపల్లి సతీష్, రామావత్ సేవానాయక్, సపావట్ నరహరి తదితరులు ఉన్నారు.

# తెరాస గెలుపులో కార్యకర్తలదే కీలకపాత్ర

ఇచ్చోడ: సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, తెరాస గెలుపులో పార్టీ కార్యకర్తలే కీలకపాత్ర పోషించారని తెరాస ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు పేర్కొన్నారు. ఆయన ఇచ్చోడలోని విఠల్‌రెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన తెరాస బోథ్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెరాస కార్యకర్తలు నీతినిజాయతీ గలవారని, 14ఏళ్లుగా పార్టీ వెన్నంటి ఉంటున్నారన్నారు. ప్రభుత్వంతో పాటు గ్రామాల్లో ప్రజల బాగోగులు చూసేది స్థానిక సంస్థల నాయకులే కనుక, సర్పంచి, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీ, సహకార, మున్సిపల్ ఎన్నికల్లో తెరాస అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# కొంప ముంచిన నిర్లక్ష్యం



ఆదిలాబాద్:గత జూన్‌లో ఎంసీఐ బృందం రిమ్స్‌ను తనిఖీ చేసినప్పుడు పలు లొసుగులు గుర్తించి, వైద్య కళాశాలకు గుర్తింపును నిరాకరిస్తున్నట్లు ప్రకటించింది. ఆసుపత్రిలోని ప్రసవ విభాగంలోని కాన్పుల గదికి గర్భిణులకు పరీక్షలు చేసే గది దూరంగా ఉండటం, విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటనలు చేయించకపోవడం, బోధన సిబ్బంది పూర్తిస్థాయిలో లేరని, పాలనాపరంగాను అధికారులు సరిగా లేరని, తదితర 22 కారణాలు ఎత్తి చూపుతూ కళాశాల గుర్తింపును నిరాకరించింది. దీంతో తమ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకున్నాయని రిమ్స్ జూనియర్ వైద్యులు ఆందోళనలు చేపట్టారు. సంస్థ నిర్వహణ తీరు బాగాలేదని, ప్రధానంగా సంచాలకుడి వైఫల్యం వల్లనే గుర్తింపునకు నోచుకోలేదని ప్రతిపక్షాలు సైతం ఆందోళనలు చేపట్టాయి. రిమ్స్ వైఫల్యాలపై 'ఈనాడు'లోనూ వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. దీనికి స్పందించిన జిల్లా పాలనాధికారి దివ్య దేవరాజన్ రిమ్స్ ప్రక్షాళనకు నడుం బిగించారు. ఆసుపత్రి పర్యవేక్షక పోస్టులో మరొకరిని ఆమె నియమించారు. అదే విధంగా కళాశాల ప్రిన్సిపల్, సహాయ సంచాలకుల పోస్టులను భర్తీ చేశారు. సంచాలకుడిని ఆ పోస్టు నుంచి తప్పించి విజయసారథికి బాధ్యతలను అప్పగించారు.

వైద్య విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

ఈ వైద్య కళాశాలకు గుర్తింపు రాకపోతే 400మంది విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్రస్తుతం వైద్యవిద్య పూర్తి చేసుకొని హౌస్ సర్జన్లు(జూనియర్ వైద్యులు)గా కొనసాగుతున్న వారికి ఎలాంటి ఇబ్బందులు లేకున్నా, ఎంబీబీఎస్ తుది సంవత్సరం చదువుతున్న విద్యార్థులతోపాటు మొదటి, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశాలున్నాయి. ఇప్పుడు హౌస్ సర్జన్లుగా పని చేస్తున్న వారు నీట్ పరీక్ష రాసుకోవచ్చని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. కాని మిగతా వారికి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందంటున్నారు వారు. వీరు వైద్యవిద్య పూర్తి చేసినప్పటికీ ఎంసీఐ గుర్తింపు రాకపోతే వారు పొందే ఎంబీబీఎస్ ధ్రువపత్రానికి గుర్తింపు ఉండదు. అయిదేళ్లపాటు ఎంత శ్రమించి చదివినా నిష్ప్రయోజనంగా మారే ప్రమాదం ఉంది. మలిదశ తనిఖీల్లోనైనా గుర్తింపు వస్తుందన్న ధీమాతో ఆసుపత్రి యాజమాన్యం ఉన్నప్పటికీ ఎంసీఐ బృందం జాడ లేకపోవడంతో ఎదురుచూపులు తప్పడం లేదు.

నెలన్నరగా ఎదురుచూపులు

రిమ్స్ సంచాలకురాలిగా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన విజయసారథిని జిల్లా పాలనాధికారి సూచనలతో మలి విడత ఎంసీఐ తనిఖీల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇది వరకు జూన్‌లో చేసిన తనిఖీల్లో ఆ బృందం ఎత్తి చూపిన లోపాలను సరిదిద్దారు. రాష్ట్రస్థాయి అధికారుల సూచనలు, సాయం తీసుకొని ఈ మేరకు ఆమె ఏర్పాట్లు చేశారు. ఎంసీఐ నిబంధనల మేరకు వైద్య విద్యార్థులు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకొని ఎంసీఐ గుర్తింపు వచ్చేలా తీర్చిదిద్దారు. అప్పటి నుంచి దాదాపు నెలన్నర రోజులుగా రేపు వస్తారు.. మాపు వస్తారంటూ ప్రతిరోజూ ఆ బృందం రాక కోసం ఎదురు చూస్తున్నారు. ఎంతకీ వారు రాకపోవడంతో నిరాశ చెందుతున్నారు. ఎన్నికల అనంతరం వచ్చే అవకాశాలున్నాయని అంచనా వేసి ఎదురుచూపులతోనే గడుపుతున్నారు. మలిదశ ఎంసీఐ తనిఖీల అనంతరమే రిమ్స్, గుర్తింపు, విద్యార్థుల భవితవ్యం ఆధారపడి ఉంది.

గుర్తింపు వస్తుందన్న ఆశాభావం ఉంది

విజయసారథిని, రిమ్స్ సంచాకురాలు

ఎంసీఐ బృందం తొలిసారి పర్యటనలలో ఎత్తి చూపిన లోపాలన్నీ సరి చేశాం. ప్రస్తుతం వారి నిబంధనల మేరకు అన్ని సవ్యంగా ఏర్పాటు చేశాం. మలి దశ ఎంసీఐ బృందం తనిఖీల కోసం ఎదురు చూస్తున్నాం. వారు ఎప్పుడొచ్చేది సమాచారం ఇవ్వరు. ఆకస్మిక తనిఖీ చేస్తారు. నెలన్నర రోజులుగా ఎదురు చూస్తున్నాం. ఈ సారి తనిఖీల్లో కళాశాలకు గుర్తింపు లభిస్తుందన్న ఆశాభావం ఉంది.

# కోట చుట్టూ అక్రమ నిర్మాణాలే



ఖిలావరంగల్: చారిత్రక ఓరుగల్లు ఖిలావరంగల్ కోట చుట్టూ అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. వీటిని చూసి కట్టడిచేయాల్సిన అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. దీంతో సిమెంట్ నిర్మాణాలను నిషేధించిన కోట చుట్టూ ప్రభుత్వ, ప్రయివేటు నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ప్రముఖ పర్యటక కేంద్రంగా గుర్తింపు పొందిన ఖిలావరంగల్‌లోని కాకతీయుల కట్టడాలు కొలువైన ప్రాంతం మొత్తం కేంద్ర పురావస్తు శాఖ సంరక్షణలోనే ఉంటుంది. ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్నా ఆ శాఖ విధించిన నిబంధనలను పాటించాల్సిందే. అయితే నిబంధనలకు నీళ్లొదిలి మట్టికోట, రాతికోట, ఇతర ప్రాచీన కట్టడాలను ఆనుకొని ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తున్నారు. కేంద్ర పురావస్తు శాఖ నిబంధనల ప్రకారం కాకతీయుల కట్టడాలకు 100 మీటర్ల దూరం వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు. ఆ తరవాత 200 మీటర్ల దూరం వరకు ఆ శాఖ అధికారుల నుంచి ప్రత్యేకంగా అనుమతులు తీసుకొని మాత్రమే నిర్మాణాలు చేపట్టాలి. దీనికి భిన్నంగా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా యథేచ్ఛగా కట్టడాలు లేస్తున్నాయి. ఇప్పటికే అనేక నివాస గృహాలు, ఇతరత్రా కాంక్రీట్ పనులు చేపట్టినవారిని గుర్తించి పురావస్తు శాఖ అధికారులు నోటీసులు జారీచేశారు. అయినా పట్టింపు లేకుండా నిబంధనలను పట్టించుకోకుండా మట్టికోట చుట్టూ నూతనంగా నిర్మాణాలు చేస్తున్నారు. పనులు ప్రారంభించిన ప్రాథమిక దశలోనే అధికారులు నిర్మాణాలను అడ్డుకోవాలి. అవసరమైతే పోలీసు బందోబస్తుతో ఆయా కట్టడాలను కూల్చివేయాలి. అలా చేయకుండా కేవలం నోటీసులు జారీచేసే అధికారులు చేతులు దులుపుకోవడంతో అక్రమ కట్టడాలు పెరిగిపోతున్నాయి. ప్రైవేటు వ్యక్తులతో పాటు మహా నగర పాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులు సైతం కోటను ఆనుకొని నిర్మాణాలు చేసేందుకు ఇష్టారాజ్యంగా నిధులు మంజూరు చేస్తున్నారు. ఇటీవల కాలంలోనే పడమరకోట మెట్టు దర్వాజను ఆనుకొని శ్మశానవాటికలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయగా ప్రస్తుతం నిర్మాణం పిల్లర్ల దశను దాటి చురుగ్గా సాగుతోంది. సామాన్య ప్రజలతో పాటు అన్ని తెలిసిన ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పర్యటక ప్రాంతాలు ఆక్రమణలకు గురికాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. అలాగే చారిత్రాత్మక సంపదను భావితరాలకు అందించేందుకు కృషి చేయాలని పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

**చట్టపరమైన చర్యలకు బాధ్యులు**

**- కేంద్ర పురావస్తు శాఖ జిల్లా అధికారి మల్లేశం**

కోట పరిసర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నవారికి నోటీసులు జారీచేశాం. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఆయా నిర్మాణాలను నిలిపివేయాలని కోరుతూ ప్రయివేటు కట్టడాలైతే వాటి యజమానులు, ప్రభుత్వ నిర్మాణాలైతే కలెక్టర్, కార్పొరేషన్ కమిషనర్, రెవెన్యూ అధికారులు, సంబంధిత పోలీస్‌స్టేషన్ వలయాధికారికి నోటీసులు పంపుతున్నాం. అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ప్రైవేటు, ప్రభుత్వ అధికారులు సైతం బాధ్యులవుతారు. తాజాగా 20 నోటీసులు జారీచేశాం. చారిత్రక కట్టడాల వద్ద ఎలాంటి నిర్మాణాలు చేయవద్దని స్థానికంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రణాళిక రూపొందిస్తున్నాం.

### అధికారులు సమన్వయంతో
# పనులను సకాలంలో పూర్తి చేయాలి
### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్,డిసెంబర్ 26, (ప్రజాపాలన): అధికారులు సమన్వయంతో పనులను సకాలంలో పూర్తి చేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. బుధవారం నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లి, నిజాంపేట తదితర ప్రాంతాలలో ఆయన పర్యటించి స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. 10 లక్షలతో చేపట్టిన పనులను రెండు, మూడు రోజులలో పూర్తి చేయాలన్నారు. కోటి రూపాయలతో ఉన్న టెండర్ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. గండిమైసమ్మ నుంచి బాచుపల్లి రోడ్డు పనులను నత్తనడకన సాగడంతో సదరు కాంట్రాక్టర్ పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాంసింగ్, డిసి రవీందర్ గౌడ్, ఎఈ ధరణీరెడ్డి, సర్పంచ్‌లు ఆగం పాండు, ప్రమీలయాదవ్, టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నాగరాజుయాదవ్, వైఎస్ ఎంపిపి కోలన్ కృష్ణారెడ్డి, నాయకులు శంబీపూర్‌కృష్ణ, గోవింద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సలీం, నగేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.



## వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలి
### యువనేస్తం ఫౌండేషన్ చైర్మన్ కె.పి.విశాల్‌గౌడ్

కుత్బుల్లాపూర్,డిసెంబర్ 26, (ప్రజాపాలన): వాహనదారులు తప్పని సరిగా సీట్ బెల్టు, హెల్మెట్ ధరించాలని యువనేస్తం ఫౌండేషన్ చైర్మన్ కె.పి.విశాల్‌గౌడ్ అన్నారు. బుధవారం స్పీక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జీడిమెట్ల డివిజన్ పరిధిలోని సుచిత్ర చౌరస్తాలో నిర్వహించిన ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కుత్బుల్లాపూర్‌గ్రామంలోని సిపిఆర్ కాలనీలో గల కె.పి.విశాల్‌గౌడ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పని సరిగా పాటించాలని సూచించారు. ప్రజలకు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి అవగాహన కల్పించడంపై స్పీక్ ఆర్గనైజేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పీక్ ఆర్గనైజేషన్ సభ్యులు ప్రణయ్‌రెడ్డి, భానుప్రతాప్, విజయ్, కృష్ణ, వంశీ, దీక్షిత, దివ్య, నిచ్చెల, రేణుక, అనిల్, నవీన్, నాయకులు శ్రీదేవి, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థి సంఘ అధ్యక్షుడు రాథోడ్



సంగారెడ్డి ప్రజాపాలన బ్యూరో డిసెంబర్ 26: సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం గిరిజన విద్యార్థి సంఘ అధ్యక్షునిగా జై సింగ్ రాథోడ్ ను ఎంపిక చేసినట్టు బుధవారం జిల్లా గిరిజన విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి పూలు సింగ్ నాయక్ ప్రకటించారు. జిల్లాలో వివిధ మండలాల్లో గిరిజన విద్యార్థి సంఘాల ఎన్నికైన వారు గిరిజన విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి. శ్రీనివాస్ నాయక్ ,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా
### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్,డిసెంబర్ 26, (ప్రజాపాలన): కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేగా వివేకానంద్ రెండవ సారి విజయం సాధించిన సందర్భంగా బుధవారం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో గల ఆయన నివాసంలో పలువురు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఆయనను కలిసి పూలమాలలతో, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తానన్నారు. తనపై నమ్మకంతో తనకు ఓటు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## టీటీయు జగిత్యాల జిల్లా క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



మెటుపల్లి, డిసెంబర్ 26, (ప్రజాపాలన) : టి.టి.యు (తెలంగాణ టీచర్స్ యూనియన్) జగిత్యాల జిల్లా శాఖ 2019 నూతన సంవత్సర క్యాలెండర్ ను కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి మేనిఫెస్టోలో పెట్టిన ఉద్యోగ, ఉపాధ్యాయుల సర్వీస్ పెంపుదల 61 పెట్టిన సందర్భంగా అట్టి విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, గత సంవత్సరం మాదిరిగానే పదవ తరగతిలో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని, అలాగే విద్యార్థుల జీవన నైపుణ్యాలను పెంపొందించలని, తెలంగాణ రాష్ట్ర విద్య అభివృద్ధిలో ఉపాధ్యాయులు మెరుగైన పాత్ర పోషించలని దేశంలోనే విద్య అభివృద్ధిలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వామి శ్రీశ్రీశ్రీ చక్రవర్తుల పురుషోత్తమా చార్యులు, టి.టి.యు జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు గుండారం ఆనంద్ కుమార్, గ్రంథాలయ డైరెక్టర్ సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు దేవ మల్లయ్య రామగౌడ్, రాజేష్,సుగిరాల గణేష్, అచ్చ విజయభాస్కర్, చందు, రాజేశ్వర్, ఖాలిద్ పాషా, అశోక్, నల్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి
### బిజెపి నాయకులు హుస్సేన్ నాయక్



మహబూబాబాద్ బ్యూరో, డిసెంబర్ 26 (ప్రజా పాలన): గూడూరు బిజెపి మండల కార్యకాయంలో అసెంబ్లీ ఎన్నిక పై సమీక్ష సమావేశం బీజేపీ మండల అధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు, బీజేపీ అసెంబ్లీ అభ్యర్థిగా నిలిచిన జాటోత్ హుస్సేన్ నాయక్ లు పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన లోటు పాట్లపై చర్చ జరిగింది. అలాగే రాబోయే గ్రామపంచాయితి ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి వ్యూహాలు అమలు చేయాలి, గ్రామాల్లో బీజేపీ పార్టీని ఎలా బలోపేతం చేయాలని చర్చించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, రాబోయే పంచాయతీ ఎన్నికల్లో మన బలాబలాలను బేరీజు వేసుకుని బీజేపీ జెండా ఎగురవేద్దామని, అలాగే నేటి నుండి కొత్త ఓటరు నమోదు కార్యక్రమం ప్రారంభమైందని, 18సం. నిండిన యువతి, యువకులను ఓటరు నమోదు చేయించాలని, కేంద్ర ప్రభుత్వ పతకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. గతంలో ఎస్సి, ఎస్టీ లకు మాత్రమే ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇచ్చేవారని, కానీ ఇప్పుడు తెలుపు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ ఉచిత గ్యాస్ కనెక్షన్లు ను కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉజ్వల యోజన పథకం ద్వారా లబ్ది పొంది వినియోగించుకో9అంటున్నారని, కాబట్టి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. ఈ సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు యాప సీతయ్య, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఒద్దిరాజు రాంచందరావు, జిల్లా నాయకులు వెంకటలక్ష్మి, గూడూరు ఎంపీపీ చెల్పూరి వెంకన్న, రాచకొండ కోమరయ్య, కాలసాని వేణు, మెరుగు మల్లయ్య, రవిసింగ్ రాథోడ్, సుధాకర్ సమ్మెట, ఒడిశెట్టి సురేష్, బొడ్డు కిరణ్ కుమార్, ఎంపీటీసీలు చెపుల శ్రీలత, గంగమ్మ, గణేష్, వాసం వేంకటేశ్వర్లు, దేసు సురేశ్, బాలాజీలు పాల్గొన్నారు.